రాజేంద్రనగర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌గా లక్ష్మీనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణకు ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

- బండ్లగూడ

వార్డు కార్యాలయాన్ని వినియోగించుకోండి

వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్, ఫిబ్రవరి 17: జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాన్ని ప్రజలు ఉపయోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ కోరారు. వెంగళరావునగర్ డివిజన్-99 జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయంలో పారిశుధ్య, ఎంటమాలజీ, హెల్త్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో ఆమె శనివారం సమీక్ష నిర్వహించారు. కార్పొరేటర్ దేదీప్య విజయ్ మాట్లాడుతూ, వెంగళరావునగర్‌లో నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమన్వయంతో అధికారులు కలిసి పనిచేయాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

రాజేంద్రనగర్ తహసీల్దార్‌గా రాములు

బండ్లగూడ, ఫిబ్రవరి 17: రాజేంద్రనగర్ తహసీల్దార్‌గా రాములు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన వేణుగోపాల్ బదిలీపై వెళ్లారు. సంగారెడ్డిలో డీఈఓగా పనిచేసిన రాములు బదిలీపై రాజేంద్రనగర్ తహసీల్దార్‌గా వచ్చి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం, రాములు మాట్లాడుతూ మండల వాసులందరికి అందుబాటులో ఉంటానని, రెవెన్యూ సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం తనను నేరుగా కలవొచ్చని సూచించారు.

జన నేతా.. శతమానం భవతి

- పలు ఆలయాల్లో పూజలు చేయించిన అభిమాన జనం
- పండుగలా కేసీఆర్ జన్మదిన సంబురాలు

బోరబండ బస్ టెర్మినల్ వద్ద అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోపీనాథ్

బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు నగరంలో పలు చోట్ల అంగరంగ వైభవంగా జరిగాయి. జన హృదయ నేతకు పెద్ద ఎత్తున ఉత్సవాలు జరిపారు. తెలంగాణ జాతిపిత, తెలంగాణ బాపు, బంగారు తెలంగాణ దార్శనికుడు, అపర భగీరథుడు కేసీఆర్‌కు జై, అంటూ అభిమానులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. నగరంలో పలుచోట్ల బైక్, కార్ల ర్యాలీలు నిర్వహించారు. మరి కొందరు నేతలు పలు ఆలయాల్లో కేసీఆర్ నిండూ నూరేళ్లు బతికేలా పూజలు చేయించారు. పేదలకు పండ్లు, స్వీట్లు పంచి పెట్టారు. బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో పండుగ వాతావరణంలో కేసీఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జరుపుకొన్నారు. పలు డివిజన్లలోనూ భారీ కేకులను అభిమాన వర్గాలు కట్ చేసి, అన్నదానాలు చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బోరబండ బస్ టెర్మినల్‌లోని అమ్మవారి ఆలయం వద్ద, ఎర్రగడ్డ పార్టీ కార్యాలయం వద్ద అన్నదాన కార్యక్రమాల్లో మాగంటి పాల్గొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జయంత్యుత్సవం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు దూడల వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, కేసీఆర్ సంపూర్ణ ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

బండ్లగూడ జాగీర్ - కిస్మత్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదినోత్సవం

శంషాబాద్ పట్టణంలో కేసీఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న వెంకటేశ్‌గౌడ్, తదితరులు

హిమాయత్‌నగర్ మల్లికార్జున బస్తీలో కేక్‌కట్ చేస్తున్న మహాలక్ష్మి రామన్ గౌడ్

యూసుఫ్‌గూడలో..

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నేతృత్వంలో శనివారం యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ కేక్ కట్‌చేసి చిన్నారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వేడుకలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎన్.సంతోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, నాయకులు కైసర్ జాన్, స్రవంతి, అమ్మాజీ, అరుణ, రమాదేవి, నూర్జహాన్, అశోక, ప్రసన్న, సీహెచ్.సాయిలక్ష్మి, రజిని, గీత, బసవరాజు, ఎం.వేణుగోపాల్, నాగరాజు, గోపాలస్వామి, శరత్, గణేష్, ధర్మారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

- జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 17

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లో చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17: కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన 36 చెక్కులను శనివారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని గౌరీశంకర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని లబ్ధిదారులకు చెక్కులు అందజేసి, అనంతరం ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు ఇచ్చిన హామీల మేరకు ఇతర పథకాలను కూడా కొత్త ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

ఎర్రగడ్డ ప్రభుత్వ ఛాతి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య

పేదల గుండెల్లో కేసీఆర్‌కు సుస్థిర స్థానం

గౌరీశంకర్ కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

- వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి
- ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా శనివారం వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లో కేసీఆర్ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బంజారాహిల్స్ రోడ్ నం.10లోని గౌరీశంకర్ కాలనీలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి కేక్ కట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే నం.1గా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పేదల గుండెల్లో కేసీఆర్ కొలువుతీరి ఉన్నాడని, ఎవరు ఎన్ని మాట్లాడినా ఆయనను తెలంగాణ ప్రజల గుండెల నుంచి తొలగించలేరని కవితారెడ్డి అన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే దానం నాగేందర్

కింగ్‌కోఠిలో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 17: ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లో రూ.87 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్‌తో ఎమ్మెల్యే దానం నాగేందర్ శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున బస్తీ, హిమాయత్‌నగర్ వీధి నం.11లో రూ.32 లక్షలు, కింగ్‌కోఠిలో రూ.55 లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నారాయణగూడ జల మండలి డీజీఎం సన్యాసీరావు, మేనేజర్ మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జి.రామన్ గౌడ్, అనీష్ గంగపుత్ర, మహేష్, మాధవి, మన్సూర్, సోహెల్, ముజఫర్ ముస్సా, అభిషేక్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ ఆదర్శప్రాయుడు

కాటేదాన్‌లోని ఎస్టీ కాలనీలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మైలార్‌దేవపల్లి, ఫిబ్రవరి 17: బంజారుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని మైలార్‌దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాటేదాన్‌లోని ఎస్టీ కాలనీలో సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద బంజారాల సాంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంజారా సాంప్రదాయ గీతాలతో, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చందునాయక్, భిఖ్యానాయక్, వెంకటేష్ నాయక్, కిరణ్ నాయక్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహావీర్ కళాశాలలో సంస్థల స్థాపనపై వర్క్‌షాప్

మైలార్‌దేవపల్లిలోని మహావీర్ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) కళాశాలలో శనివారం 'సంస్థల స్థాపనకు కావాల్సిన నైపుణ్యం - ప్రవర్తనా వైఖరి' అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ జరిగింది. ఇన్నోవేషన్ కౌన్సిల్, సివిల్ డిపార్‌మమెంట్ ఆధ్వర్యంలో ఇందుకు కళాశాల కార్యదర్శి సంరెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగానికే పరిమితం కాకుండా సొంత సంస్థను ఏర్పాటు చేసుకొని నలుగురికి ఉపాధిని ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- మైలార్‌దేవపల్లి, ఫిబ్రవరి

ఆస్తి పన్ను చెల్లించండి: డీసీ

మోతీనగర్‌లో హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ మిషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అన్సర్ అహ్మద్, రేష్మ, ఎండీ హబీబ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ, ఫిబ్రవరి 17: ఆస్తి పన్ను వసూలులో మరింత వేగం పెంచాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవి కుమార్ బిల్ కలెక్టర్లను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు బిల్ కలెక్టర్‌తో ఆస్తి పన్ను వసూలుపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పన్ను వ సూలులో నిర్లక్ష్యం తగదన్నారు. పన్ను చెల్లించని వారికి నోటీసులను అందించాలన్నారు.

గోవును రాష్ట్ర మాతగా ప్రకటించాలి

సంతకాలు సేకరిస్తున్న భక్తులు

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 17: గోవును రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు కోరారు. నారాయణ గూడ, విఠల్‌వాడీలోని శ్రీహనుమాన్ దేవాలయం వద్ద భక్తులతో శనివారం సంతకాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో బజరంగ్ సేన నాయకులు యర్రం శ్రీనివాస్, మనోజ్, రామేశ్వర్ మిశ్రా పండిత్, రవీందర్‌ప్రసాద్, ఉపేంద్ర ప్రసాద్, భునేశ్వరి, ఆనంద్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 17: రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2022- 23, 2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించి రూ.5500 కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తక్షణమే ఫీజులను మంజూరు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 17: ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. అడ్మిన్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన ప్రకారం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన గిరీశ్, శివాలి(30) దంపతులు, ఒక కుమారుడు, కుమార్తెలు నగరంలో నివసిస్తున్నారు. 2018లో ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు. దీంతో గిరీశ్ రామంతాపూర్‌లో ఉంటుండగా, హిమాయత్‌నగర్ ఉర్దూ హాల్ లైన్ సమీపంలోని అద్దె ఇంటిలో ఇద్దరి పిల్లలతో కలిసి శివాలి ఉంటూ ఈవెంట్ మేనేజర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. శనివారం సాయంత్రం భర్త గిరీశ్‌కు ఫోన్ చేసి పిల్లలను తీసుకెళ్లు తనకు పని ఉందని చెప్పింది. ఇద్దరు పిల్లలు ఆరుబయట ఆడుకుంటున్న క్రమంలో శివాలి ఇంట్లోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆర్థిక ఇబ్బందుల తోనే శివాలి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. శివాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వేతనాలు చెల్లించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

కాటేదాన్‌లో కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో పరిశ్రమ గేటు ముందు ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 17: కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వడంతో ఇబ్బందులకు గురి చేస్తున్న పరిశ్రమల యజమానులపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ నాయకులు జాజాల రుద్ర కుమార్ అన్నారు. కాటేదాన్‌లో ఐస్ క్రీమ్ కప్స్ ప్లాస్టిక్ ప్లేట్స్ తయారు చేసే పరిశ్రమను బసత్‌సింగ్ నిర్వహిస్తున్నాడు. ఇందులో యూపీకి చెందిన సునీత, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రియలు కార్మికులుగా మూడేండ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. నాలుగు నెలల నుంచి వారికి రావాల్సిన వేతనాలు ఇవ్వకుండా పరిశ్రమ యజమాని బసత్‌సింగ్ కాలయాపన చేస్తూ వేతనాలు ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులు సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ కమిటీని ఆశ్రయించడంతో జాజాల రుద్ర కుమార్ శనివారం పరిశ్రమను సందర్శించి యజమానిని కలిసేందుకు వెళ్లారు. అనంతరం, గేటు దగ్గర కార్మికులు హాజరు బుక్స్ చూతుపూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేసింది. యజమాని అందుబాటులో లేకపోవడంతో ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో పరిష్కారం చేయాలని లేని యెడల పై అధికారులకు సమస్యను వివరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ కాటేదాన్ క్లస్టర్ నాయకులు సయ్యద్ ఫరీద్, సచిన్ పాల్గొన్నారు.

విద్యుత్తు సామగ్రి అపహరణ

వెంగళరావునగర్, ఫిబ్రవరి 17: ఇల్లు కట్టుకునేందుకు కొనుగోలు చేసి తెచ్చిన ప్లంబింగ్ విద్యుత్తు సామగ్రిని దొంగలు అపహరించుకెళ్లారు. మధురానగర్ పోలీసుల ప్రకారం, మధురానగర్ జీ బ్లాక్ 64లోని ప్లాట్ నం.4లో నూతన గృహాన్ని న్యాయవాది ఎస్.రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఇంటికి కావాల్సిన శానిటరీ వస్తువులు, ట్యాపులు, మరుగుదొడ్లు, ప్లంబింగ్, విద్యుత్తు సామగ్రి, విద్యుత్తు వైర్ల బండిళ్లను తెచ్చి ఇంట్లో దాచి పెట్టారు. 8 బాత్‌రూమ్‌లకు సంబంధించిన ప్లంబింగ్ సామగ్రి, విద్యుత్తు వైర్ల బండిళ్లను ఇంట్లో దాచి తాళం వేసి వెళ్లారు. ఉదయం వచ్చి చూసుకునేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోని ప్లంబింగ్ సామగ్రి, విద్యుత్తు సామగ్రి కనిపించలేదు. ఖరీదైన ఇంటి సామగ్రి అంతా చోరీకి గురైందని గ్రహించిన బాధితుడు రవీందర్ రెడ్డి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రణాళికతో చదవండి.. ఉత్తమంగా నిలవండి

పదో తరగతి విద్యార్థుల అవగాహన సమావేశంలో రంగారెడ్డి ఈవో సుశీందర్ రావు

అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సుశీందర్ రావు, తదితరులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 17: ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ మార్కులు సాధించాలని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు సూచించారు. శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ ఎస్వీ రెడ్డి గార్డెన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని రాజేంద్రనగర్, గండిపేట్, శంషాబాద్ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఈవో రాంరెడి ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. బట్టి చదువులు కాకుండా ప్రణాళిక ద్వారా ఒక్కో సబ్జెక్టులో ముఖ్యమైన అంశాలను ఎంచుకొని వాటిని పూర్తి స్థాయిలో చదివి ఉత్తమంగా మార్కులు సాధించేలా పరీక్షలు రాయాలన్నారు. ప్రతి రోజు ఉదయం నిద్రలేచిన వెంటనే రెండు గంటల పాటు చదవడంతో పాటు రాసుకోవాలన్నారు. తిరిగి పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పే అంశాలను తెలుసుకొని ఏదైనా అర్థం కాని అంశం ఉంటే ఉపాధ్యాయుల చేత తిరిగి చెప్పించుకోవాలని సూచించారు. పాఠశాలలో చెప్పిన అంశాలను దీంతో పాటు సాయంత్రం రెండు గంటల పాటు మరోసారి చదువుకోవాలన్నారు. ఇలా ప్రణాళికాబద్ధంగా చదువుకున్నప్పుడే మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో శంషాబాద్ ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్విరాజు, వైస్ ఎంపీపీ నీలం నాయక్, ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, వెంకటరమణ గౌడ్‌లతో పాటు 1800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My Client Sri Gunnala Chandrashekar S/o. G. Venkaiah, R/o. Hyderabad states that he got filed OS No.78/2018 on the file II Add District Judge, Ranga Reddy District L.B. Nagar filed a suit against Lionel J. Kurut and others for the property to an extent of Ac. 2-20 Gts. in Survey No. 203, situated at Shamshabad Village and Mandal Ranga Reddy District and the Hon'ble High Court in CMA 475/2019 has granted "Status Quo Orders" pending this two cases Mr. Anil Agarwal and others trying to alienate the suit schedule property by altering the same as per their whims and fancies without any manner or right or title. In this regard all the general public are hereby advised not to transact to the above Sy. No. 203 property and if they to do so they shall be liable for cost and consequences there of including prosecution

Sd/- V. Ranga Babu,
Advocate,
Flat No.102
Naani Residency,
Opp: Snehapuri Colony,
Nagole,
R.R.District-500035
Cell: 9848425013

శివాజీ జయంతి రోజున సెలవు ప్రకటించాలి

ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సీడీ చవాన్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న చవాన్, సంగమేశ్వర్, అనంతలక్ష్మి, పాండురంగం తదితరులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 17: ఛత్రపతి శివాజీ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సీడీ చవాన్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శివాజీ కేవలం మరాఠా ప్రాంతానికే రాజు కాదని, యావత్ భారతావని గర్వించదగిన మహా నాయకుడన్నారు. హైంద వ జాతి రక్షణ, అభ్యున్నతికి పాటుపడ్డారని, దేశంలోని ప్రతి ఒక్కరు ఆయన శౌర్య పరాక్రమాలను ఆరాధిస్తారని, అలాంటి వ్యక్తి జయంతిని నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తమ నినాదానికి సినీ తారలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు సుమారు 77 వేల మంది మద్దతుగా నిలిచారన్నారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు ప్రతి ఏడాది ఫిబ్రవరి 19న జాతీయ సెలవు దినంగా పాటించాలన్నారు. జయంతి సందర్భంగా నగరంలో భారీ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సనత్‌నగర్ వరకు ర్యాలీ ఉంటుందన్నారు. సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు బాబా పాండురంగం, సంగమేశ్వర్, బాలకృష్ణ గౌడ్, ఉమా చవాన్, దిలీప్, రమేశ్ పాల్గొన్నారు.